క్లుప్తంగా

టీవీఎస్ ఎక్సెల్ చోరీ

బీబీపేట: బీబీపేటలో ఎంబరి సంతోష్‌కు చెందిన టీవీఎస్ ఎక్సెల్ వాహనం చోరీకి గురైనట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. వివరాలు.. సంతోష్ గత నెల 10న తన షాప్ ముందు వాహనం నిలిపి ఉంచి కొద్దిసేపటికి వచ్చి చూసేసరికి కనిపించలేదు. దీంతో శుక్రవారం వరకు ఎంత వెతికినా దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సదాశివనగర్ ఎస్సైగా రంజిత్



సదాశివనగర్(ఎల్లారెడ్డి): సదాశివనగర్ ఎస్సైగా రంజిత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజు పిట్లం మండలానికి బదిలీ అయ్యారు.

దోమకొండ ఎస్సైగా ఆంజనేయులు



దోమకొండ: దోమకొండ ఎస్సైగా ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన గణేష్ రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్లా జిల్లా నుంచి ఆంజనేయులు బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు తీసుకున్నారు.

రామారెడ్డి ఎస్సైగా నరేష్



రామారెడ్డి: రామారెడ్డి ఎస్సైగా నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రామారెడ్డి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కొండ బదిలీపై మద్నూర్ పీఎస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో మెదక్ జిల్లా పాపన్నపేట ఎస్సైగా ఉన్న నరేష్‌ను రామారెడ్డి ఠాణాకు బదిలీపై వచ్చారు.

రాజంపేట ఎస్సైగా పుష్పరాజ్



రాజంపేట: రాజంపేట ఎస్సైగా పుష్పరాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పుష్పరాజ్ బదిలీపై రాజంపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టగా రాజంపేటలో ఎస్సైగా పని చేస్తున్న సంపత్ డీపీవో(కామారెడ్డి)కి బదిలీ అయ్యారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాధాదేవి

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జ్యోతిర్మయి రాధాదేవి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన శ్రీనాథ్ నిజామాబాద్ జిల్లా ధర్పల్లి ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లగా హైదరాబాద్‌లోని బోరబండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న రాధాదేవిని భిక్కనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు.

పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ

పిట్లం(జుక్కల్): మండలంలోని అన్నారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కిషన్ కుమారుడు నిక్షిత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులు, ఇద్దరు పేద విద్యార్థులకు బట్టలను పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పుట్టిన రోజును పురస్కరించుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంబోతుల లింగాగౌడ్, మద్దెల బాగయ్య, సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

బదిలీ అయిన అధికారులకు సన్మానం



మాచారెడ్డి: మాచారెడ్డి అటవీ రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పలువురు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రేంజ్ కార్యాలయంలో వారిని ఎఫ్ఆర్వో దివ్య సన్మానించారు. బదిలీ అయినవారిలో సెక్షన్ ఆఫీసర్ పవన్ కుమార్‌తో పాటు మరో 11 మంది సిబ్బంది ఉన్నారు.

అధ్వానంగా రామక్కపల్లి బడి

- కూలేందుకు సిద్ధంగా ఉన్న పైకప్పు
- రెండేళ్ల క్రితమే గ్రామ కమ్యూనిటీ భవనంలోకి మార్పు
- తాత్కాలిక భవనంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



కమ్యూనిటీ భవనంలో కొనసాగుతున్న పాఠశాల



పెచ్చులూడి కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ప్రస్తుత ప్రభుత్వం కొలువుదీరాక 'అమ్మ ఆదర్శ పాఠశాల' పేరిట చేపట్టిన అభివృద్ధి పనులతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు నూతన కళను సంతరించుకున్నాయి. పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి వసతి, కరెంట్ సదుపాయం, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంతో ఆనందంగా వారి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. కాని ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితులు నాగిరెడ్డిపేట మండలం రామక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో నెలకొన్నాయి. గ్రామంలోని పాఠశాల భవనం గతంలో శిథిలావస్థకు చేరుకుంది. చిరుజల్లులు కురిస్తేచాలు పైకప్పు నుంచి వర్షపునీరు ఊరుస్తుంది. దీంతోపాటు పైకప్పు నుంచి పెచ్చులూడి పడేవి. ఈ క్రమంలో గ్రామంలోని విద్యార్థులను పాఠశాలకు పంపేందుకు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపేవారుకాదు. ఫలితంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతూ డబుల్ డిజిట్ నుంచి సింగిల్ డిజిట్‌కు చేరింది. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో రెండేళ్ల క్రితం పాఠశాలను గ్రామంలోని కమ్యూనిటీ భవనంలోకి మార్చారు. కమ్యూనిటీ భవనం వద్ద టాయ్‌లెట్స్, తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు, టాయ్‌లెట్స్ సౌకర్యార్థం విద్యార్థులు కమ్యూనిటీ హాల్ నుంచి పాఠశాల భవనం వరకు వెళ్లాల్సి వస్తుంది.

రెండోసారి ప్రతిపాదనలు..

అమ్మ ఆదర్శ పాఠశాల కింద మండలంలోని రామక్కపల్లి పాఠశాలకు మొదట రూ.2లక్షల39 వేల నిధులు కేటాయించారు. వాటిలో తాగునీటి వసతి ఏర్పాటుకు రూ.75 వేలు, టాయ్‌లెట్స్ ఏర్పాటుకు రూ.32 వేలు, ఎలక్ట్రిసిటీ ఏర్పాటుకు రూ.22 వేలు, పాఠశాల భవనం మరమ్మతుల కోసం రూ.లక్షా10 వేల చొప్పున కేటాయించారు. కాగా పాఠశాల భవనం మరమ్మతులకు కేటాయించిన నిధులు సరిపోకపోవడంతో మరోసారి ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా అధికారులు ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత అధికారులు రూ.4 లక్షల 30 వేలతో మరోమారు ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపారు. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పాఠశాల భవనం మరమ్మతు పనులు చేపట్టనున్నారు. అప్పటివరకు విద్యార్థులకు తిప్పలు తప్పేలా లేవని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



మద్నూర్‌లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మద్నూర్(జుక్కల్): అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవాలని లీడింగ్ ఫైర్‌మెన్ నర్సింలు సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంటామని అన్నారు. అంత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై వారు వివరించారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలో అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు.అధికారి వినోద్,సిబ్బంది పాల్గొన్నారు

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న భవిత స్కూల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సుధాకర్ ఆధ్వర్యంలో ప్రమాదాల నుంచి బయట పడడం, తదితర అంశాలపై వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ గురుచరణ్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

దోమకొండ: సాక్షి కథనానికి స్పందించి దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ ఉన్న ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను అధికారులు తొలగించారు. కార్యాలయానికి వచ్చే వారికి కలుగుతున్న ఇబ్బందులపై జులై 29న ముళ్ల పొదలను తొలగించండి అనే శీర్షికతో సాక్షిలో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించడంతో సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయానికి వచ్చే క్రయ విక్రయదారులు హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



మహమ్మద్ నగర్‌లో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రాజేశ్వరి



బాన్సువాడలో..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు కొనసాగాయి. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టించడం మంచిదన్నారు. ఆరు నెలలు నిండి తర్వాత పోషకాహారంతో పాటు తల్లి పాలను రెండేళ్ల వరకు తాగించడం తల్లికీ బిడ్డకు శ్రేయస్కరమని వారు సూచించారు. పలువురికి అన్నప్రాశన చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో



రామారెడ్డిలో..



లింగంపేట: ఇందిరానగర్ అంగన్‌వాడి కేంద్రంలో..



గోపాల్‌పేట్ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని పలు ప్రయివేట్ డిగ్రీ కళాశాలల్లో బలవంతంగా విద్యార్థులను చేర్చుకుంటున్నారని, ఇష్టంలేని విద్యార్థులు సర్టిఫికెట్లు అడిగితే రూ.10 వేల ఫీజు చెల్లించాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏబీవీపీ హాస్టల్స్ సెల్ జిల్లా కన్వీనర్ ఖలీల్ ఆరోపించారు. శుక్రవారం ఖలీల్ మాట్లాడారు. ఇబ్బందులు పెట్టకుండా అడిగిన వారి సర్టిఫికెట్లు ఇవ్వాలని లేకుంటే ఏబీవీపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ప్రతినిధులు కృష్ణ, రాకేష్, అల్తాఫ్ పాల్గొన్నారు.

రోడ్డును పట్టించుకోండి సారూ!



రోడ్డుపై నిరసన తెలుపుతున్న యువకులు

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో గుంతలమయమైన రోడ్డును బాగు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును కోరుతూ శుక్రవారం పలువురు యువకులు రోడ్డుపై మోకాళ్లపై కుర్చొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పాత రాష్ట్ర రహదారిపై అడుగడుగునా గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా నాయకులు, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని యువకుడు రాజు ముదిరాజ్ ప్రశ్నించారు. విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి శివగంగా వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

తాగు నీటి సమస్య తీర్చడానికి స్థలాల పరిశీలన



బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలో ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీర్చడానికి స్థలాలను పరిశీలన చేశారు. జూనియర్ కాలేజ్, పాత బాన్సువాడలోని గూడెం గల్లీలో ఇంజినీర్ల సహాయంతో స్థలాల పరిశీలనలో కాసుల బాల్ రాజ్ పాల్గొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజి రెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల రవీందర్ తదితరులున్నారు.

'స్థానిక' ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



సదాశివనగర్‌లో మాట్లాడుతున్న మర్రి బాపురెడ్డి



బీబీపేటలో సమావేశమైన బీజేపీ నాయకులు



ఎల్లారెడ్డిలో హాజరైన కార్యకర్తలు

సదాశివనగర్/బీబీపేట/మాచారెడ్డి/కామారెడ్డి రూరల్/ఎల్లారెడ్డి:త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ నాయకులు సూచించారు. శుక్రవారం సదాశివనగర్, బీబీపేట, మాచారెడ్డి, ఎల్లారెడ్డి, కామారెడ్డి మండలాల్లో పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ నుంచి అభ్యర్థులను నిలిపి వారి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.



మాచారెడ్డిలో సమావేశమైన బీజేపీ నాయకులు



కామారెడ్డిలో మాట్లాడుతున్న తోట బాలరాజు

రహదారా.. మురికి కాలువా!



వివేకానంద కాలనీలోని రహదారి పరిస్థితి

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి వివేకానంద కాలనీలోని రైల్వే స్టేషన్ పడమర గేటు వైపు కోర్టు రహదారి అధ్వాన స్థితికి అద్దం పడుతుంది ఈ దారి. వివేకానందకాలనీకి చెందిన ప్రధాన మురికి కాలువను గతంలో గ్రావిటీ ప్రకారం కాకుండా లోపభూయిష్టంగా నిర్మించడంతో తరుచూ మురికినీరు రహదారిపైకి ప్రవహిస్తుందని కాలనీవాసులు చెబుతున్నారు. లోతుగా ఉన్న మురికి కాలువ స్థానంలో కొత్తగా గ్రావిటీ ప్రకారం కాలువ నిర్మిస్తే గానీ సమస్య పరిష్కారం కాదని అంటున్నారు. మున్సిపల్ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనర్హం.

ఎమ్మార్పీఎస్ నేతల సంబురాలు



మద్నూర్‌లో సంబురాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నేతలు



పెద్దకొడప్‌గల్‌లో ..

ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. పలు గ్రామాల్లో టపాసులు కాల్చి, ర్యాలీలు నిర్వహించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిలో..



నాగిరెడ్డిపేటలో మందకృష్ణకు పాలాభిషేకం



రాజంపేటలో..



లింగంపేటలో..



రామారెడ్డిలో..



కుర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు..

సీఎం అభినందన సభకు తరలిన ఉద్యోగులు



ఎల్లారెడ్డి నుంచి వెళ్తున్న ఉద్యోగులు



కామారెడ్డి నుంచి..

సాక్షి నెట్‌వర్క్:హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం సీఎంకు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న అభినందన సభకు జిల్లా నుంచి పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ ఎత్తున ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నందుకు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న అభినందన సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

దాబా హోటల్ యజమానులపై కేసు నమోదు

బాన్సువాడ రూరల్: మండలంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న దాబాహోటళ్లపై శుక్రవారం బాన్సువాడ పట్టణ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు దాబా హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు కొనసాగుతుండటంతో యజమానులపై కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

కామారెడ్డి అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య, ప్రధాన కార్యదర్శి సంగయ్య, రాష్ట్ర యూత్ కార్యదర్శి దేవరి నందులు కోరారు. రజకులను న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అవయవదాత కుటుంబానికి ఆర్థిక సాయం

భిక్కనూరు: పెద్దమల్లారెడ్డికి చెందిన అవయవదాత మెట్టు ప్రవీణ్ కుటుంబానికి ముదిరాజు సంఘం పెద్దమ్మ గుడి నడిమి పాండి సభ్యులు రూ.13 వేలు అందజేశారు. ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

బాన్సువాడ రూరల్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని బోర్లంక్యాంపు బాలికల గురుకుల విద్యాలయం నూతన ప్రిన్సిపల్ శైలజ అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా పద్మకుమారి స్థానంలో శైలజ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రిన్సిపల్‌కుశుభాకాంక్షలు తెలిపారు.

ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్ : ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఎల్లారెడ్డి పోస్ట్ మాస్టర్ సుజిత్ కుమార్ అన్నారు. వెల్లుట్లలో గ్రామస్తులకు పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించారు. పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలంలోని కొనతండా, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీ పనులను శుక్రవారం ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. అమ ఆదర్శ కమిటీ ద్వారా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతులను ఆయన తెలుసుకున్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

పెద్దకొడప్‌గల్(జుక్కల్): పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు కలిసి హైదారాబాద్‌లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి వెళ్లే మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

నియామకం

కామారెడ్డి అర్బన్/మాచారెడ్డి: బీజేపీ గిరిజన మోర్చా(ఎస్టీ మోర్చా) నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణతార ప్రకటించారు. అధ్యక్షుడిగా బడావత్ నవీన్‌నాయక్, ఉపాధ్యక్షులుగా మాలోత్ శ్రీను, ఎరుకల రాఘు, శంకర్, బానోత్ రాజు, గుగులోత్ గణేష్, ప్రధాన కార్యదర్శులుగా బానోత్ నరేష్, రాథోడ్ రంజిత్, కార్యదర్శులుగా విస్లవత్ గోవింద్, ఎస్.గణేష్, బాలునాయక్, మీనా బాయి, కోశాధికారిగా బి.నారాయణ, ఐటీ సెల్ ఇన్‌చార్జిగా బట్టు రాహుల్, కార్యవర్గసభ్యులుగా బానోత్ మహిపాల్, బర్మావల్ గంభీర్‌సింగ్, గుగులోత్ రాజులను నియమించారు.